క్లుప్తంగా

డీబీటీ విధానంలో పింఛన్ పంపిణీ

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పురపాలక సంఘ పరిధిలో సామాజిక పింఛన్ దారులకు మే, జూన్ మాసాలకు సంబంధించి నేరుగా నగదు పంపిణీ చేయకుండా డీబీటీ విధానంలో వారి బ్యాంకు ఖాతాలో ప్రభుత్వం జమ చేస్తుందని కమిషనర్ రమేష్‌బాబు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ బ్యాంకు ఖాతా లేని విభిన్న ప్రతిభావంతులు, దివ్యాంగులు, తీవ్రమైన అనారోగ్యంగా ఉండేవారికి, వృద్ధులకు నేరుగా సచివాలయ సిబ్బంది అందజేస్తారన్నారు.

ఎన్నికల విధులపై శిక్షణ



మాట్లాడుతున్న ఆర్డీఓ రవిశంకర్‌రెడ్డి

శ్రీకాళహస్తి: సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు నియమితులైన సెక్టార్ అధికారులకు పోలింగ్ రోజున కార్యాచరణ ఏ విధంగా నిర్వహించాలో మూడో విడత శిక్షణ తరగతులను సోమవారం ఆర్డీవో రవిశంకర్‌రెడ్డి నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా పోలింగ్ విధులు నిర్వహించాలని తెలిపారు. తొలుత మాక్ పోలింగ్ నిర్వహించాలన్నారు. మున్సిపల్ కమిషనర్ రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

కూటమి మాయమాటలు నమ్మవద్దు


సీతారాంపేటలో ప్రచారం చేస్తున్న నాయకులు

ఏర్పేడు: కుల, మత, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ మేలుచేసే వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందని, కూటమి పార్టీల మోసపూరిత మాటలను నమ్మ వద్దని వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్‌రెడ్డి, పార్టీ మండల నాయకులు అన్నారు. సోమవారం మండలంలోని సీతారాంపేట, వెంకటాపురం, ఎస్సీ, ఎస్టీ కాలనీలో సిద్ధం ఎన్నికల ప్రచార కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం జగనన్న ప్రకటించి మేనిఫెస్టో అన్ని వర్గాలకు ఆమోద్యయోగంగా ఉందన్నారు. టీడీపీ కూటమి నాయకుల మోసపూరిత మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. ఐదేళ్ల వైఎస్సార్ సీపీ పాలనలో గ్రామాలు ఎంతో అభివృద్ధిచెందాయని వివరించారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై రెండు సార్లు బటన్ నొక్కి ఎమ్మెల్యేగా బియ్యపు మధుసూదన్‌రెడ్డిని, తిరుపతి ఎంపీగా డాక్టర్ మద్దిల గురుమూర్తిని గెలిపించాలని కోరారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు రమణయ్య యాదవ్, కో-ఆప్షన్ సభ్యుడు బత్తిశెట్టి, సింగిల్‌విండో అధ్యక్షుడు జనార్దన్‌యాదవ్, మాజీ అధ్యక్షుడు నాగార్జునరెడ్డి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్ కరీముల్లా, పలువురు నాయకులు పాల్గొన్నారు.

జగనన్న కోసం మేము సిద్ధం


కంచనపుత్తూరు ప్రచారంలో నాయకులు

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని కంచనపుత్తూరులో సోమవారం మాజీ సర్పంచ్ గురవయ్య, యూత్ నాయకుడు జ్ఞానకుమార్ ఆధ్వర్యంలో జగనన్న కోసం మేము సిద్ధం -మా గ్రామం సిద్ధం- మాబూత్ సిద్ధం కార్యక్రమాన్ని నిర్వహించారు. భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. గ్రామంలో కరపత్రాలతో ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగాలంటే వైఎస్సార్ సీపీని మరోసారి ఆదరించి, భారీ మెజారిటీతో ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్, తిరుపతి ఎంపీ అభ్యర్థి మద్దిల గురుమూర్తిని గెలిపించాలని కోరారు. గత టీడీపీ ప్రభుత్వ హయంలో నెరవేరని హామీలను వివరించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని వివరించారు.

అనుబంధ విభాగాల నూతన కార్యవర్గం

రేణిగుంట: వైఎస్సార్ సీపీ తొట్టంబేడు మండల అనుబంధ విభాగాల నూతన కార్యవర్గాన్ని కేంద్ర కమిటీ సోమవారం ప్రకటించింది. మండలం ఎస్సీ సెల్ అధ్యక్షుడుగా కత్తి నాగరాజు, బీసీ సెల్ అధ్యక్షుడిగా కరకంబాడి సుబ్బరాయులు, యూత్‌వింగ్ అధ్యక్షుడిగా కొన్నలి వెంగళరావు నాయుడు, మహిళా విభాగం అధ్యక్షురాలిగా చిట్టత్తూరు లత, మైనారిటీ సెల్ అధ్యక్షుడిగా షేక్ షబ్బీర్ బాషను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. నూతన అధ్యక్షులుగా నియమితులైన వీరంతా రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని మళ్లీ అధికారంలోకి తీసుకొచ్చేందుకు శక్తివంచన లేకుండా పని చేస్తామని స్పష్టం చేశారు.

మీ వెంటే ఉంటా.. సేవకుడిగా పనిచేస్తా

- నాలుగున్నర ఏళ్లలో 30 ఏళ్ల అభివృద్ధి
- ప్రజా ఆశీర్వాద పాదయాత్రలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి


ఎమ్మెల్యేకు గజమాలతో స్వాగతం


తొండమాన్‌పురం ప్రచారంలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి, నాయకులు

శ్రీకాళహస్తి : ఎమ్మెల్యేగా గెలిచినా ఎల్లవేళలా మీ వెంటే ఉంటూ మీసేవకుడిగా పనిచేస్తానని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బియ్యపు మధుసూదన్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని తొండమాన్‌పురం పంచాయతీలో ప్రజా ఆశీర్వాద పాదయాత్రలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకుల్లా గెలిచినా, ఓడినా ప్రజా సమస్యలను గాలికొదిలి హైదరాబాద్‌లో కాపురం ఉండే తత్వం తనది కాదన్నారు. ఎమ్మెల్యేగా గత ఐదేళ్లుగా ప్రజల వెంటే ఉంటూ సేవలందిస్తున్నానని తెలిపారు. కరోనా కష్టకాలంలో ప్రాణాలను ఫణంగా పెట్టి ప్రజల మధ్యన ఉంటూ రూ.కోట్ల సొంత నిధులతో అనేక సహాయ కార్యక్రమాలు చేశానని తెలిపారు. శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చొరవతో నియోజకవర్గంలో నాలుగున్నర ఏళ్లలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. రానున్న ఎన్నికల్లో మరోసారి ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని ప్రజలను కోరారు.

అడుగడుగునా ఆత్మీయ స్వాగతం

తొండమాన్‌పురం పంచాయతీలో అడుగుపెట్టిన ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డికి పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. నాయకులు బర్రె హేమభూషణ్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, జయచంద్రారెడ్డి, అమర్నాథరెడ్డి, వెంకటరెడ్డి, భరత్, కోటేశ్వర్‌రెడ్డి, చంద్రశేఖర్, చంద్ర, రాజాలక్ష్మి, రవికుమార్‌రెడ్డి, మోహన్, శ్రీనివాసులు, శేఖర్, సుధాకర్, వెంకటేష్, సురేష్, చెంగయ్య, దొరబాబు, హరికృష్ణ, నారాయణ, చెంగల్రాయులు, రామకృష్ణారెడ్డి, భాస్కర్‌రెడ్డి, బలరామయ్య, నాదమునిరెడ్డి, గిరి గజమాలలతో ఘనస్వాగతం పలికారు.

వైఎస్సార్‌సీపీదే విజయం: మహిళల భరోసా

రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ తిరుగులేని విజయం సాధిస్తుందని పలువురు మహిళలు ముక్తకంఠంతో తెలియజేశారు. అనునిత్యం మహిళాభ్యున్నతి, సంక్షేమం కోసం శ్రమించిన జగనన్నకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపిస్తామని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పార్టీ ముఖ్య నేతలు వయ్యాల కృష్ణారెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, జయముని, ఈశ్వర్‌రెడ్డి, రాఘవరెడ్డి, వడ్లతంగాళ్ బాలాజీ ప్రసాద్‌రెడ్డి, ముని, జయకృష్ణారెడ్డి, యుగంధర్‌రెడ్డి, భానుమూర్తి యాదవ్, గోపీగౌడ్, చెంగల్రాయులు, అంకయ్య, సుబ్బమ్మ, గుణ, మునిరాజ, శివారెడ్డి, మనోహర్, రాజేంద్ర, రమణ, రామచంద్రయ్య, గురవయ్య, వినాయక, హరి, సుధాకర్‌రెడ్డి, దిలీప్, చంద్రారెడ్డి, మునిరత్నంరెడ్డి, బాలిరెడ్డి, వెనురెడ్డి, మురళి, భక్తకంఠేశ్వర్‌రెడ్డి, మహేంద్ర, మల్లికార్జున్‌రాజు, సుబ్బు, రామచంద్రారెడ్డి, వెంకటేశ్వర్‌నాయుడు, చంద్రశేఖర్‌నాయుడు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి అసెంబ్లీ బరిలో 15 మంది

శ్రీకాళహస్తి: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో శ్రీకాళహస్తి శాసనసభ బరిలో 15మంది అభ్యర్థులు నిలిచారని ఎన్నికల ఆర్వో, ఆర్డీవో రవిశంకర్‌రెడ్డి వెల్లడించారు. సోమవారం నామినేషన్ల ఉపసంహరణల అనంతరం ఆయన మాట్లాడుతూ 27 మంది అభ్యర్థులు నామినేషన్ వేయగా, స్క్రూటీన్లో నాలుగు తిరస్కరించినట్లు చెప్పారు. మిగిలిన 23 మందిలో ఎనిమిది మంది నామినేషన్లు ఉపసంహరించుకున్నారన్నారు. పోటీలో 15మంది అభ్యర్థులు నిలిచారని తెలిపారు.

సత్యవేడు అసెంబ్లీ బరిలో 15 మంది

సత్యవేడు: సార్వత్రిక ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణల అనంతరం సోమవారం సాయంత్రం 15మంది అభ్యర్థులు బరిలో నిలిచారని ఎన్నికల రిటర్నింగ్ అధికారి నరసింహులు తెలిపారు. ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్లను ఉపసంహరించుకోవడంతో 15 మందితో తుది జాబితాను ఖరారు చేశామన్నారు.

అభ్యర్థుల వివరాలు

నూకతోటి రాజేష్(వైఎస్సార్ సీపీ- సీలింగ్ ఫ్యాన్), ఆదిమూలం(తెలుగుదేశం-సైకిల్), బాలగురవం బాబు(ఇండియన్ నేషనల్ కాంగ్రెస్-హస్తం), సి. సుప్రియ(బహుజన్ సమాజ్‌పార్టీ-ఏనుగు), ఇండిపెండెంట్లు .. వి.కిరణ్(బ్యాటరీ), విజయ్‌కుమార్(బావి), సి.కిరణ్‌కుమార్(బ్యాట్‌మెన్), కోగిల వెంకటాచలం(కుండ), కోళ్ల విజయకుమార్(ఉంగరం), ఎన్.చెంగయ్య(పనసకాయ), రమేష్‌బాబు(గన్నా కిసాన్), కె.రాఘవయ్య(బ్యాట్), జే. రాజశేఖర్(రూమ్ కూలర్), వెట్టి వెంకటేష్(క్యారంబోర్డు), వెంపల్ల కృష్ణారావు(పండ్లబుట్ట) గుర్తులు కేటాయించారు.

ఓటుతో చంద్రబాబుకు దళితులు బుద్ధిచెప్పాలి


దళితుల ఆత్మీయ సమావేశంలో ప్రసంగిస్తున్న కల్లూరి చెంగయ్య

వరదయ్యపాళెం: దళితులు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలంటే మళ్లీ జగన్‌మోహన్ రెడ్డి సీఎం కావాలని, దళితుల ద్రోహిగా చరిత్రకెక్కిన చంద్రబాబుకు రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటు రూపంలో బుద్ధి చెప్పాలని ఐక్య దళిత మహానాడు జాతీయ అధ్యక్షుడు కల్లూరి చెంగయ్య పిలుపునిచ్చారు. సోమవారం సాయంత్రం వరదయ్యపాళెంలోని ఓ ప్రైవేటు కల్యాణ మండపంలో వైఎస్సార్ సీపీ దళిత ప్రజాప్రతినిధులు, ముఖ్యనేతల ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దళిత వర్గాలకు పెద్దపీట వేసి ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా సమతుల్యతను పాటించారన్నారు. 14ఏళ్ల ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు దళితులుగా ఎందుకు పుట్టామా అని అవహేళన చేస్తూ దళిత జాతిని కించపరిచి అవమానాలు చేశారని నిప్పులు చెరిగారు.

ఆదిమూలం పతనానికి నాంది

సత్యవేడు నియోజకవర్గంలో జెడ్పీటీసీ మాజీ సభ్యుడిగా ఉన్న కోనేటి ఆదిమూలంకు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అండదండలతో రెండు పర్యాయాలు ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశమిచ్చారని, ఒక్కసారి ఎమ్మెల్యే గెలుపొంది నేడు అదే పెద్దిరెడ్డి కుటుంబంపై అవాకులు, చవాకులు పేలడం ఆయన పతనానికి నాంది అని చెంగయ్య పేర్కొన్నారు. నాడు ఒక సామాన్య కార్యకర్తగా ఉన్న ఆదిమూలం నేడు రూ.కోట్లకు పడగలెత్తారని, వైఎస్సార్‌సీపీలో సేవ చేసే దళిత వర్గానికి ద్రోహం చేసి టీడీపీలో చేరడం దారుణమన్నారు. సత్యవేడు నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ ఘన విజయానికి దళితులందరూ అండగా నిలవాలని తెలిపారు. జేసీఎస్ కన్వీనర్ చిన్నా, జిల్లా కార్యవర్గ సభ్యుడు బందిల సురేష్, ఎస్సీ సెల్ మండల కన్వీనర్లు ప్రభాకర్ (వరదయ్యపాళెం), గురవయ్య (బీఎస్‌కండ్రిగ), మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బుజ్జమ్మ, సునీల్, సర్పంచులు వేణు, నరేంద్ర, నాయకులు గిరిప్రసాద్, తిరుపాల్, శిబిచక్రవర్తి, రాధాకృష్ణ, ప్రతాప్, లక్ష్మీనారాయణ, గజా పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీని మరోసారి ఆదరించండి


9వ వార్డు ప్రచారంలో బియ్యపు శ్రీవాణిరెడ్డి

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి ఎమ్మెల్యేగా బియ్యపు మధుసూదన్‌రెడ్డిని మరోసారి ఆదరించాలని ఆయన సతీమణి శ్రీవాణిరెడ్డి కోరారు. సోమవారం ఆమె 9వ వార్డులో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ఐదేళ్ల పాలనలో అందించిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. సంక్షేమ పాలనకోసం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంను చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. శ్రీకాళహస్తిలో 30 ఏళ్లలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయన్నారు. నిత్యం అందుబాటులో ఉండే బియ్యపు మధుసూదన్‌రెడ్డి మరోసారి గెలిపించాలన్నారు. ఆర్టీసీ వైస్ చైర్మన్ మిద్దెల హరి, నాయకులు మునిలక్ష్మి, మాధవి, అమాన్, వెంకటేశ్వర్లు, డిష్ రాజేంద్ర, శేఖర్, పాలమంగళం రవి, రామచంద్రారెడ్డి, ఆర్కాడు శేఖర్, కరుణాకర్‌శెట్టి, బాబు, గఫూర్, అల్తాఫ్, పుష్ప, కిరణ్మయి, శీను, కుమార్, మోహన్, వెంకటేష్, పురుషోత్తం, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా 18వ వార్డులో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో జనార్దన్‌పవార్, శరవణ, పగడాల రాజు, హరినాయుడు, పెరుమాళ్ తదితరులు పాల్గొన్నారు.

నవరత్నాలతో ఇంటింటికీ లబ్ధి

శ్రీకాళహస్తి(తొట్టంబేడు) : వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే ప్రజారంజక పాలన సాధ్యమవుతుందని ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం అన్నారు. సోమవారం ఆయన తొట్టంబేడు పంచాయతీ కల్లిపూడి పరిధిలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాల ద్వారా ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరిందని తెలిపారు. ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలకు ఎనలేని సేవలందించినట్లు చెప్పారు. ఎమ్మెల్యే అభ్యర్థి బియ్యపు మధుసూదన్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి గురుమూర్తికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్ సీపీలో చేరగా, వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నాయకులు రత్నంరెడ్డి, మురళి, కృష్ణారెడ్డి, బాలాజీ, డాక్టర్ రమణ పాల్గొన్నారు.


కల్లిపూడిలో ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం

ప్రశాంత ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు


సూచనలిస్తున్న అబ్జర్వర్ ఉజ్వల్ కుమార్ ఘోష్

పిచ్చాటూరు: రానున్న సార్వత్రిక ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులకు తిరుపతి పార్లమెంట్ జనరల్ అబ్జర్వర్ ఉజ్వల్ కుమార్ ఘోష్ సూచించారు. సోమవారం పిచ్చాటూరు పోలింగ్ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మండలంలో అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, వాటికి తీసుకున్న ముందు జాగ్రత్త చర్యలపై ఏఈఆర్‌ఓ హుస్సేన్ సాహెబ్‌తో వివరాలు తెలుసుకున్నారు. శాంతి భద్రతల సమస్యలపై ఎస్‌ఐ వెంకటేశ్వర్లను ఆరా తీశారు. డీఎస్పీ శ్రీనివాసరావు, సెక్టార్ ఆఫీసర్ సంజీవ రెడ్డి, వీఆర్‌ఓలు ప్రియాంక, సెల్వం తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ కార్యాలయం ప్రారంభం



రేణిగుంట: మండలంలోని కరకంబాడి పంచాయతీ తారకరామానగర్‌లో సోమవారం వైఎస్సార్ సీపీ నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. రేణిగుంట జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సి.తిరుమలరెడ్డి, డీసీసీబీ మాజీ చైర్మన్ సిద్దాగుంట సుధాకర్‌రెడ్డి చేతుల మీదుగా కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో పార్టీ శ్రేణులంతా ఏకతాటిపైకి వచ్చి ఎమ్మెల్యే అభ్యర్థి బియ్యపు మధుసూదన్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి గురుమూర్తిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు. ఎంపీపీ కలపాటి హరిప్రసాద్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు గంగారి రమేష్, పేరూరు మునిరెడ్డి, మన్యం శ్రీనివాసులురెడ్డి, సర్పంచ్ ఆవుల మునివెంకట్రామిరెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు కన్నయ్య, ఖదీర్, వెంకటయ్య, రాజేష్, స్వర్ణలత, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మామండూరులో ఎమ్మెల్యే ప్రచారం

రేణిగుంట మండలం మామండూరులో మంగళవారం సాయంత్రం శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని ఎంపీపీ కలపాటి హరిప్రసాద్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గంగారి రమేష్ తెలిపారు. పార్టీ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

జగనన్నతోనే సంక్షేమం, అభివృద్ధి


కీళపూడిలో ప్రచారం చేస్తున్న నూకతోటి రాజేష్

- ఒక్క అవకాశం ఇస్తే మీ వాడిగా పనిచేస్తా
- ప్రచారంలో నూకతోటి రాజేష్ విజ్ఞప్తి


పిచ్చాటూరు బైక్ ర్యాలీలో నాయకులతో వైఎస్‌ఆర్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్

పిచ్చాటూరు: దేశానికే ఆదర్శంగా నిలిచిన సంక్షేమ, అభివృద్ధి పథకాలు కొనసాగాలంటే జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందని, ప్రజలంతా వైఎస్సార్ సీపీని మరోసారి ఆదరించాలని ఆపార్టీ సత్యవేడు ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్ కోరారు. సోమవారం మండలంలోని కీళపూడి, నీరువాయి, వేలూరు, వెంగళత్తూరు పంచాయతీల్లో పార్టీ శ్రేణులతో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉదయం 9 గంటలకు కీళపూడి శ్రీవీరాంజనేయ స్వామి ఆలయంలో పూజల అనంతరం ప్రచారాన్ని ప్రారంభించారు. ఆయా గ్రామాల్లో ఆయనకు అపూర్వ స్వాగతం లభించింది. ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్ సీపీ మేనిఫెస్టోలోని అంశాలను వివరిస్తూ.. కరపత్రాలను పంచారు. తనకు ఒక్క అవకాశం ఇస్తే జగనన్న సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తానని స్పష్టం చేశారు. నీరువాయిలో బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి గజమాలతో నివాళి అర్పించారు. ప్రతి ఒక్కరు సత్యవేడు ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు, ఎంపీ అభ్యర్థిగా మద్దిల గురుమూర్తికి రెండు ఓట్లు ఫ్యాను గుర్తుపై వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జగనన్న వలంటీర్ వ్యవస్థ అమలుతో అవ్వ, తాతలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వెంట ఉన్నారని గుర్తించి చంద్రబాబునాయడు కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని రాజేష్ ఆరోపించారు. వలంటీర్ల ద్వారా పింఛన్లు పంపిణీని అడ్డుకుని వారి అవస్థలకు కారకులవుతున్నారని మండిపడ్డారు. టీడీపీకి వృద్ధుల ఘోడు తప్పదన్నారు.

వైఎస్సార్ సీపీలో జోష్

మండలంలో సోమవారం ఎన్నికల ప్రచారం ప్రారంభించిన నూకతోటి రాజేష్‌కు మద్దతుగా మాజీ ఎమ్మెల్సీ కందేరి జయచంద్ర నాయుడు తనయుడు, ట్రాన్స్ ఫామ్ ఇండియా ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి కల్యాణ్ చక్రవర్తి కీళపూడిలో ప్రచారం చేశారు. అలాగే ఉమ్మడి చిత్తూరు జిల్లా రిటైర్డ్ జెడ్పీ సీఈఓ వెంకటస్వామి నీరువాయిలో రాజేష్‌తో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. సింగిల్ విండో చైర్మన్ కేటీ హరిశ్చంద్రా రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ జెర్సీలు ధరించిన యువకులతో కలిసి పిచ్చాటూరులో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు చలపతిరాజు, రాష్ట్ర కార్యదర్శి కేవీ భాస్కర్ నాయుడు, టౌన్ సర్పంచ్ కేజీ రోస్ రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు కె.విష్ణుప్రియ, మాజీ వైస్ ఎంపీపీ పాలపద్మనాభం, సర్పంచ్‌లు భూపతి, కిరణ్‌కుమార్, అన్నదురై, ఎంపీటీసీ సభ్యులు వేలు, శోభన్, రమేష్ రాజు, బేబి, జేసీఎస్ కన్వీనర్ తొప్పయ్య, నాయకులు ముద్దుకృష్ణమ రాజు, గజేంద్ర, మోహన్, పాండియన్, గోవిందన్, పాండియన్, ప్రభాకర్, శేఖర్, వెంకటేష్, మురళీ నాయుడు, పరంధామ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఆదరించండి


33వ వార్డు ప్రచారంలో బియ్యపు పవిత్రారెడ్డి



శ్రీకాళహస్తి: ఎమ్మెల్యేగా బియ్యపు మధుసూదన్‌రెడ్డి గెలిచిన తర్వాతే శ్రీకాళహస్తి నియోజకవర్గం ఐదేళ్లలో ఎంతో అభివృద్ధి చెందిందని ఆయన కుమార్తె పవిత్రారెడ్డి అన్నారు. సోమవారం 33వ వార్డు పరిధిలోని ప్రాజెక్టు వీధిలో ఆమె ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ఆమె ప్రజలతో మమేకమయ్యారు. జగనన్న ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గంలో 30 ఏళ్ల బొజ్జల పాలనలో సాధ్యం కాని అభివృద్ధిని ఎమ్మెల్యేగా మధుసూదన్‌రెడ్డి నాలుగున్నర ఏళ్లలో చేసి చూపించారని తెలిపారు. శ్రీకాళహస్తి పట్టణంలోని నాలుగు మాడ వీధుల్లో భూగర్భ విద్యుత్ సౌకర్యం కల్పించారని, మృతదేహాల ఖననానికి శ్మశానం లేకపోవడంతో కైలాసధామం నిర్మించారని తెలిపారు. కైలాసగిరి ప్రదక్షిణ మార్గంలో రహదారి, మండపాలు నిర్మించినట్లు పేర్కొన్నారు. స్వర్ణముఖి సుందరీకరణకు నాంది పలికారని త్వరలోనే పూర్తి అవుతుందని తెలిపారు. శివంటు శివం రోడ్డు పనులకు ఆమోదం లభించాల్సి ఉందని పేర్కొన్నారు. టీడీపీ నాయకులు ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో ప్రజలపై కపట ప్రేమ చూపిస్తున్నారని ఆరోపించారు. ఎన్నికలకు ఆరు నెలల ముందు శ్రీకాళహస్తికి చేరుకున్నారని విమర్శించారు. బియ్యపు మధుసూదన్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి నిరంతరం ప్రజాసేవలోనే ఉన్నారని, కరోనా కష్టకాలంలో సైతం ప్రాణాలను ఫణంగా పెట్టి రూ.కోట్ల సొంత నిధులు వెచ్చించి సేవ చేశారన్నారు. మరోసారి బియ్యపు మధుసూదన్‌రెడ్డిని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు జైకృష్ణారెడ్డి, భరత్‌కుమార్‌రెడ్డి, మునస్వామి, శంకర్, సతీష్‌రెడ్డి, సుకుమార్, పురుషోత్తంగౌడ్, మునిబాబు, కరీముల్లా, చిన్న, చెంగమ్మ, ప్రభు, ఆశీక్, మల్లికార్జున్‌గౌడ్, మున్నా రాయల్, ఆర్కాడు శంకర్, రవి, తలపదామోదర్‌రెడ్డి, జయగోపాల్, మురళి, లక్ష్మీపతిరెడ్డి, శ్రీరాములుగౌడ్, మమతమ్మ, భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా చంద్రశేఖర్

వరదయ్యపాళెం: సత్యవేడు ఎంపీడీఓ ఎం.చంద్రశేఖర్‌కు వరదయ్యపాళెం మండల బాధ్యతలను అదనంగా అప్పగించారు. సోమవారం వరదయ్యపాళెం ఎంపీడీఓ కార్యాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల కడప జిల్లా నుంచి బదిలీపై వచ్చి ఎంపీడీఓగా బాధ్యతలు స్వీకరించిన మహబూబ్‌బీ అనారోగ్య కారణాలతో మెడికల్ లీవ్‌పై వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో సార్వత్రిక ఎన్నికల ప్రక్రియను కార్యాలయ అధికారుల సమన్వయంతో సజావుగా జరిగే చర్యలు తీసుకుంటామన్నారు.

వైద్య సేవలు అందుతున్నా విషం చిమ్మారు

ఏర్పేడు: మండలంలోని వికృతమాల గ్రామంలో డెంగీతో బాధపడుతున్న రోగులకు పాపానాయుడుపేట పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్య సేవలు అందుతున్నా పనిగట్టుకుని పచ్చపత్రిక ఈనాడులో 'ఊరూరా జ్వరాలు..ఆదుకోని జగనన్న సురక్ష' శీర్షికన వార్త ప్రచురితం కావడంతో గ్రామస్తులు తీవ్రంగా మండిపడ్డారు. సుమారు వారం, పదిరోజులకు ముందు వికృతమాల గ్రామంలో జ్వరాలతో బాధపడుతున్న పలువురు రోగులు పాపానాయుడుపేట పీహెచ్‌సీకి చికిత్స కోసం వెళ్లారు. పీహెచ్‌సీలో రక్త పరీక్షలు చేసి డెంగీ జ్వరంగా వైద్య సిబ్బంది గుర్తించారు. వెంటనే పీహెచ్‌సీ వైద్యాధికారి నాగరాజు ఆధ్వర్యంలో గ్రామంలో ఇంటింటి సర్వే చేపట్టి, రక్త పరీక్షలు, వైద్య శిబిరాలు, కాలువల్లో మురుగు తొలగింపు, మెలాథీన్ స్ప్రే, ఫాగింగ్ తదితర చర్యలు చేపట్టారు. డెంగీతో బాధపడుతున్న రోగులను మెరుగైన వైద్యం కోసం తిరుపతి రుయాకు తరలించారు. వికృతమాలలో పాపానాయుడుపేట పీహెచ్‌సీ ఆధ్వర్యంలో రక్త పరీక్షలు చేసి డెంగీ జ్వరంగా గుర్తించినట్లు వైద్యాధికారి నాగరాజు చెప్పారు. అప్పటి నుంచి గ్రామంలో వైద్య సిబ్బంది రోగులకు సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రస్తుతం గ్రామస్తులకు డెంగీ జ్వరాలు తగ్గినట్లు తెలిపారు. సమాచారం తెలుసుకోకుండా కావాలనే ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చేలా కథనం రాసినట్లు ఉందని గ్రామస్తులు ఏవగించుకున్నారు.




వికృతమాలలో రక్త పరీక్షలు చేస్తున్న వైద్యాధికారి నాగరాజు(ఫైల్), వైద్య శిబిరం నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది, మురుగును తొలగిస్తున్న కూలీలు